మాడల్ స్కూల్ హాస్టల్‌లో సమస్యలు పరిష్కారం

కులకచర్లలో మాడల్ స్కూల్‌లో బోరు మోటారును ఏర్పాటు చేయిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, నవంబర్ 30 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో ఉన్న మాడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. బాలికల హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం ఎంపీడీవో రామకృష్ణ హాస్టల్‌కు వెళ్లి సమస్యలను పరిశీలించారు. అక్కడ నెలకొన్న తాగునీరు, పారిశుధ్య తదితర సమస్యలను పరిష్కరించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ప్రచురించడంతో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్‌లో సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్లూఎస్ డీఈ సుబ్రహ్మణ్యం, కేజీబీవీ ఎస్‌వో దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.5కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవనం

పురపాలక సంఘం కార్యాలయ భవన నిర్మాణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ అశోక్

పరిగి, నవంబర్ 30 : పరిగి మున్సిపల్ కార్యాలయ భవనాన్ని రూ.5కోట్లతో నిర్మించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ తెలిపారు. ఈ మేరకు నూతన భవనం ప్లాన్‌ను కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం కార్యాలయం భవనం ఉన్న చోటు నుంచి కొద్ది వెనకాల నూతన భవనం నిర్మాణం చేపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్యాలయాన్ని పాత ఎంపీడీవో కార్యాలయంలోకి మార్చనున్నట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయాన్ని జీ ప్లస్ 2 భవనంగా నిర్మాణం చేపడుతామని, ఉద్యోగులు, సమావేశం హాలు, చైర్మన్, కమిషనర్ల చాంబర్లు ఈ భవనంలో నిర్మిస్తామన్నారు. డిసెంబర్ మొదటి వారంలో మున్సిపల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వారాల రవీంద్ర, నాగేశ్వర్, వెంకటేశ్, నాయకులు బి.రవికుమార్, ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, తాహెర్‌అలీ, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణ బాధ్యత అందరిది

- తాండూరు తహసీల్దార్ తారాసింగ్
- పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన కల్పించిన అధికారులు

తాండూరు రూరల్ : మల్కాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

తాండూరు రూరల్, నవంబరు 30 : పౌర హక్కుల రక్షణ బాధ్యత అందరిదని తాండూరు తహసీల్దార్ తారాసింగ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్కాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరంగా చర్యలుంటాయన్నారు. సమాజంలో అందరికీ సమానంగా జీవించే హక్కు ఉందని, రాజ్యాంగం.. పౌరులకు ఆ హక్కు కల్పించిందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సమాజంలో జీవించాలని తెలిపారు. అంతకు ముందు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అధికారులతో కలిసి తహసీల్దార్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎస్సై విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

దోమ : మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో వెంకట్ అన్నారు. దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అవాంఛనీయ ఘటనలను మూకుమ్మడిగా ఖండించాలని తెలిపారు. వారికి రక్షణ కల్పించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలో తెలిసో తెలియకో జరుగుతున్న బాల్య వివాహాలపై ప్రజలకు అవగహన కల్పించి వాటిని జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంచందర్ రావు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

బషీరాబాద్ : సమాజంలో ప్రతి ఒక్కరికీ పౌర హక్కులపై అవగాహన ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని కుప్పన్‌కోట్ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌరులందరూ తమ హక్కులను పొందాలన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు, బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన ఉండాలని సూచించారు. ఎదుటి వ్యక్తి హేళన చేస్తే, కించపరిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఒకరి హక్కులకు ఇంకొకరు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయన్నారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రాధిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూడవత్ చందర్ నాయక్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కలిగిఉండాలి

మర్పల్లి : పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవ గాహన కలిగి ఉండాలని ఎస్సై సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని, అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. చదువుకునే పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సిరిపురం హాస్టల్ వార్డెన్ తుల్జారామ్‌గౌడ్, ఆర్ఐ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



బషీరాబాద్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై శంకర్

దోమ : మోత్కూర్‌లో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మర్పల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై సురేశ్

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

మర్పల్లి, నవంబర్ 30 : హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తక్కలి శివ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాలల సింహ గర్జన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక సంఖ్యలో పాల్గొని సింహ గర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యాదయ్య, జగన్, శోభన్, పెంటయ్య, నర్సింహులు, మారుతి, రాకేశ్, బిల్లా, శేఖర్, ప్రవీణ్, శ్రీనివాస్, నరేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లిలో మాలల సింహా గర్జన వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఎన్ఎంఏఏ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు

వికారాబాద్, నవంబర్ 30 : నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ (ఎన్ఎంఏఏ) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.సత్తయ్య, మొరంగపల్లి అశోక్ తెలిపారు. శనివారం ఎన్ఎంఏఏ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఎంఏఏ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వికారాబాద్ ఎస్ఏపీ కళాశాల గ్రౌండ్‌లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు 30 ఏండ్లు పైబడిన యువతీ యువకులకు (మాస్టర్లకు) రన్నింగ్, వాకింగ్, జంపింగ్, త్రోస్ తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు శ్రీనివాస్, విజయ్, సత్యం, నరేందర్, ప్రవీణ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

పోటీలకు ఏర్పాట్లు చేసిన ఎన్ఎంఏఏ సభ్యులు

కష్టాల ప్రయాణం

- బస్సులు లేక ప్రయాణికుల పాట్లు
- సీఎం సభకు 23 బస్సులు
- డ్రైవర్‌పై దాడితో ఆగిన 31 ప్రైవేటు బస్సులు

పరిగి బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపులు

పరిగి, నవంబర్ 30 : ఓవైపు మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సభకు 23 ఆర్టీసీ బస్సులు వెళ్లాయి. మరోవైపు ప్రైవేటు బస్సు డ్రైవర్‌ను కొట్టారనే కారణంతో ప్రైవేటు బస్సు డ్రైవర్లు విధులు బహిష్కరించడంతో 31 బస్సులు నిలిచిపోవడంతో వివిధ రూట్లలో బస్సులు లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. శనివారం పరిగి నుంచి వివిధ రూట్లలో నడపాల్సిన బస్సులు లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందుల పాలయ్యారు. ఇతర డిపోల నుంచి వచ్చే బస్సుల్లో కిక్కిరిసిన ప్రయాణికులతో బస్సులు నడిచాయి. పరిగి ఆర్టీసీ డిపోలో మొత్తం 72 బస్సులు ఉండగా వాటిలో శనివారం మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు సదస్సుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవగా ఈ సభకు పరిగి డిపోకు చెందిన 25 బస్సులను బుక్ చేశారు. ఈ బస్సుల్లో పరిగి ప్రాంతం నుంచి రైతులను మహబూబ్‌నగర్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేయగా 2 బస్సులు రద్దు చేసుకోవడంతో శనివారం ఉదయమే 23 బస్సులు ఆయా గ్రామాలకు వెళ్లాయి.

బస్సు ఆపలేదని..

కొందుర్గు మండలం రాంచంద్రాపురం వద్ద బస్సు ఆపలేదనే కారణంతో ప్రైవేటు ఆర్టీసీ బస్సు డ్రైవర్ శివప్రసాద్‌ను శుక్రవారం కొట్టడంతో శనివారం ప్రైవేటు బస్సుల డ్రైవర్లు విధులు బహిష్కరించారు. తమ డ్రైవర్‌పై దాడి జరిగితే ఆర్టీసీ అధికారులు, బస్సుల యజమానులు సరైన విధంగా స్పందించలేదనే కారణంతో వారు విధులు బహిష్కరించడంతో 31 ప్రైవేటు బస్సులు నిలిచిపోయాయి. శనివారం ఉదయం నుంచి పరిగి బస్టాండ్‌లో ప్రయాణికుల వెతలు చెప్పనలవి కాదు. ఏకంగా 54 బస్సులు లేకపోవడంతో వివిధ రూట్లలో బస్సులు రద్దయ్యాయి. మరోవైపు ఉదయం నుంచి విద్యాభ్యాసం కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు, విధి నిర్వహణకు వెళ్లే ఉద్యోగులు బస్టాండ్‌కు చేరుకోగా అరకొర బస్సులతోపాటు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బస్సుల కోసం నిరీక్షణ

షాద్‌నగర్, మహబూబ్‌నగర్ రూట్‌లో అత్యధికంగా ప్రైవేటు ఆర్డినరీ బస్సులే నడుస్తాయి. మిగతా ఎక్స్‌ప్రెస్ బస్సులు హైదరాబాద్-కొడంగల్ రూట్‌లో నడుస్తాయి. శనివారం ఉదయం ఈ మూడు ప్రధాన రూట్‌లలో బస్సుల కొరతతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉన్నారు. కనీసం ప్రైవేటు బస్సుల డ్రైవర్లతో ఆర్టీసీ ఉన్నతాధికారులు సరైన విధంగా చర్చించి ఉంటే బస్సుల కొరత ఉండకపోయేది. ఉదయం 8 గంటల సమయంలో ప్రైవేటు బస్సుల డ్రైవర్లందరూ బస్టాండ్‌కు చేరుకొని డిపో మేనేజర్ కరుణ శ్రీతో మాట్లాడారు. ప్రధానంగా శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు డ్రైవర్‌పై దాడి జరిగితే సాయంత్రం 5 గంటల వరకు ఎవరూ స్పందించలేదని ప్రైవేటు బస్సుల డ్రైవర్లు వాపోయారు. ఈ సందర్భంగా తాను పోలీసులకు ఫోన్ చేసి కేసు బుక్ చేయించానని డిపో మేనేజర్ పేర్కొనగా కనీసం డ్రైవర్ పరిస్థితి ఎలా ఉందని సైతం ఏ ఒక్క అధికారి అడగలేదని డ్రైవర్లు చెప్పారు. బస్సు ప్రయాణికులతో నిండుగా ఉండి ఆపకుంటే ఎవరైనా ఫిర్యాదు చేస్తే బస్సు ఎందుకు నిలపలేదని అడిగే అధికారులు డ్రైవర్‌పై దాడి చేస్తే స్పందించలేదన్నారు. ఈ దశలో తనకు డ్రైవర్లతో సంబంధం లేదని, ప్రైవేటు బస్సుల యజమానులతోనే మాట్లాడుతానని డిపో మేనేజర్ పేర్కొనడంతో సమస్య మరింత జఠిలంగా మారి ప్రైవేటు బస్సుల డ్రైవర్లు బస్సులు తీయకుండా నిరసన తెలిపారు.

ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లడంతో..

అనంతరం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ దృష్టికి ఈ సమస్యను వెళ్లడంతో వెంటనే తాండూరు డిపో మేనేజర్‌ను పరిగికి పంపించి ప్రైవేటు బస్సుల డ్రైవర్లతో మాట్లాడించారు. ఆర్టీసీ అధికారుల హామీతో ఉదయం 11 గంటల తర్వాతే ప్రైవేటు బస్సులు నడిపించారు. ఆర్టీసీ అధికారుల తీరుతో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందుల పాలవడంతో పాటు కళాశాలల సమయం దాటిపోవడంతో పలువురు విద్యార్థులు ఇండ్లకు తిరుగుముఖం పట్టారు. ఆర్టీసీ అధికారులు సరైన విధంగా స్పందించి ఉంటే ఈ సమస్య తలెత్తేది కాదని పలువురు ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఉదయం 7.20 గంటల నుంచి 8.30 గంటల వరకు వికారాబాద్ రూట్‌లో బస్సులు రావడం లేదని ఉపాధ్యాయురాలు ప్రభావతి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా వికారాబాద్ రూట్ తమది కాదని, తమకు సంబంధం లేదని, వికారాబాద్ డిపో బస్సులు నడుస్తాయని డీఎం చెప్పారు. ఈ దశలో వికారాబాద్ రూట్‌లో బస్సుల సమస్యపై ట్విట్టర్‌లో స్వయంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాలేదని ఉపాధ్యాయురాలు పేర్కొన్నారు. రోజూ సమయానికి బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆమె పేర్కొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణ శ్రీతో మాట్లాడుతున్న ప్రైవేటు బస్సుల డ్రైవర్లు

బస్సులు లేక కళాశాలకు వెళ్లలేకపోయా..

పరిగి బస్టాండ్ నుంచి శనివారం ఉదయం హైదరాబాద్ రూట్‌లో సరైన బస్సులు లేకపోవడంతో కళాశాలకు వెళ్లలేదు. ప్రతిరోజు ఉదయం పరిగి నుంచి అజీజ్‌నగర్‌లోని కళాశాలకు వెళ్తాను. శనివారం ఉదయం హైదరాబాద్ రూట్‌లో తక్కువ బస్సులు ఉండడం, ప్రైవేటు బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులందరం ఇబ్బంది పడ్డాం. కళాశాల సమయం దాటిపోవడంతో తనతోపాటు చాలామంది వెళ్లలేకపోయాం. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

–ఆశిష్, బీటెక్ విద్యార్థి



పరిగి బస్టాండ్‌లో హైదరాబాద్ బస్సు ఎక్కేందుకు పెద్ద ఎత్తున చేరుకున్న ప్రయాణికులు

ప్రైవేటు బస్సుల డ్రైవర్ల విధుల బహిష్కరణతో నిలిచిపోయిన ప్రైవేటు బస్సులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



జెడ్పీహెచ్ఎస్ నం.1 ఉపాధ్యాయులకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు

పరిగి, నవంబర్ 30 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో దవాఖానల పాలయ్యారని, కొంతమంది విద్యార్థులు చనిపోయారన్నారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంతోనే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని చెప్పారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకుడు వెంకటరమణ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that our client Sri. Pole Janardhan S/o. Late Pole Jagannadham,R/o H.No.3-3-68, Near Masjid Lane, L.B.Nagar, Hyderabad-500074., intends to purchase Plot i.e., **Plot No.236, admeasuring 240 Sq.Yards or200 Sq.Mtrs in Sy.No.93 situated at Injapur Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District.**, from its lawful owner V.Ushasree W/o.P.Muralidhar Rao, R/o.Anand Nagar, Khairathabad, Hyderabad., who having acquired her title through a reg sale deed bearing Doc No.14501/1994 dated 14-12-1994.

Therefore the general public are hereby inform that any person or persons including Banks and financial institutions having any kind of objection, right, claim or interest or title by way of mortgage or pledge or in any other manner in respect of the above said property, such person/persons shall put forth their claims/objections if any to the undersigned within 7 days from the date of publication of this notice, along with documentary evidence in person, otherwise our client shall proceed with the sale transactions of the property and get the sale deed registered as per law in his favour and any claim or objection thereafter shall be deemed to have been waived.

Sd/- **E.AMARENDER**
Advocate
O/o.2-3-692/1/D/68/B, Durga Nagar, Amberpet, Hyderabad- 013.
Cell No.9700575500, 8977888869

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

కులకచర్ల, నవంబర్ 30 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులు వివిధ హోదాల్లో తమ ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొగులమ్మ, వీరేశం, రాఘవేందర్‌రెడ్డి, శేఖర్, దీప, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962